దాసరి
# ఉదయం
https://epaper.udayamdaily.com
తెలుగు దినపత్రిక

సంపుటి : 13 | సంచిక : 43 | బుధవారం, 23 అక్టోబర్, 2024 | జగిత్యాల | ఎడిటర్ - మొహమ్మద్ ఇమ్రాన్ | వెల : రూ. 1.00 | పేజీలు : 04

## జగిత్యాలలో కాంగ్రెస్ నేత
# హత్య కలకలం....!

- కాంగ్రెస్ నాయకుడు గంగారెడ్డి హత్య..
- అనుచరుడి హత్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ...
- మీ పార్టీకో దండం... మీకో దండం... అంటూ ఉద్వేగం..
- నిందితులను కఠినంగా శిక్షించాలని రోడ్డుపై ఎమ్మెల్సీ బైఠాయింపు..
- నిందితులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే....
- గంగారెడ్డి హత్య ఘటనపై ఆరాతీసిన టిపిసిసి చీఫ్



**ఉదయం ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 22 :** జగిత్యాల జిల్లా జాబితాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డిని మంగళవారం గుర్తు తెలియని దుండుగులు ఆయన స్వగ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో గంగారెడ్డిని కారుతో వెనుక నుండి ఢీకొట్టి, పడిపోయిన గంగారెడ్డిపై విచక్షణారహితంగా కత్తులతో దాడి చేసి హత్య చేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన గంగారెడ్డిని స్థానికులు, కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు రక్షణ లేకుండా పోయిందని, పార్టీ ఫిరాయింపుదారుల కుట్ర వల్లనే ఈ హత్య జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంగా రెడ్డిని చంపితే తనను చంపినట్లుగానే భావిస్తున్నానన్నారు. హంతకులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతూ గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులతో జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ చౌరస్తా వద్ద బైఠాయించారు. గత మూడు నెలలుగా కాంగ్రెస్లో ఎన్నో అవమానాలతో పాటు మానసిక క్షోభకు గురవుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలకు వ్యతిరేకంగా 10 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేరుకున్నారని, స్వంత పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ముసుగులో బిఆర్ఎస్ నాయకులు హత్యలు చేయిస్తున్నారని విమర్శించారు.

టిపిసిసి చీఫ్ మ హేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఫోన్ చేసి గంగారెడ్డి హత్య ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా జగిత్యాలలో పార్టీ కోసం పని చేస్తే మంచి బహుమతి ఇచ్చారంటూ, తనను క్షమించాలని, తాను ఇక పార్టీలో కొనసాగాలేనంటూ మధ్యలోనే టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ను కట్ చేసినట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్కుమార్ నీకో దండం..నీ పార్టీకో దండం అంటూ, ఇకపై ఏదైనా స్వచ్ఛంధ సంస్థ పెట్టి ప్రజలకు సేవ కార్యక్రమాలు చేస్తానని, పార్టీలో అవమానాలు భరిస్తూ తాను ఉండలేనని ఆవేదన వ్యక్తం చేశారు.

# సాధారణ ఆదివాసీలను విడుదల చేయాలి

-పౌరహక్కుల సంఘం డిమాండ్










**ఉదయం విలేఖరి ఖమ్మం, అక్టోబర్,22**

గ్రామంలోకి ప్రవేశించి సాధారణ ప్రజలను అదుపులోకి తీసుకున్న నలుగురు ఆదివాసి వ్యక్తులను వెంటనే విడుదల చేయాలనీ పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. టేకవెంట్ల గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున 5.25 గంటలకు గ్రామాన్ని పూర్తిగా చుట్టుముట్టి మయాంద్ర సోధి , సోడి రాజ్ కుమార్ , దేవా బార్సే,ఉర్ర కుంజమ్ సాధారణ గ్రామస్థులను అరెస్టు చేసి ఉసూరు పోలీస్ స్టేషన్కు తీసుకపోయినట్లు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారనీ పేర్కొన్నారు . నలుగురి వ్యక్తులను తీసుకపోతున్న సందర్భంలో పోలీసు బలగాలను ఎందుకు తీసుకెళ్తున్నారని ప్రశ్నించగా మహిళలపై , గ్రామస్తులపై , బలగాలు బెదిరింపులకు గురిచేసారని నలుగురు వ్యక్తులకు పోలీసు బలగాలు ఆధీనంలోకి తీసుకోవడంతో ప్రాణహాని ఉంటుందని ఆందోళన చెందుతున్నారు ,పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ డబల్ ఇంజన్ సర్కార్ చతీసుఘడ్ రాష్ట్రంలో ఆదివాసుల హక్కులు జీవించే హక్కు హరిస్తూ అడవిలో ఆదివాసులపై అప్రకటిత ఎమర్జెన్సీని అమలు పరుస్తున్నాయనీ పేర్కొన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నలుగురుఆదివాసి వ్యక్తులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్రకమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్ నారాయణరావు ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.

# గంగారెడ్డి హత్యపై పలు అనుమానాలు....!

- గంగా రెడ్డి హత్య పాతకక్షలతోనా..? లేక రాజకీయ కోణమా..?
- కరుడుకడిన కాంగ్రెస్ వాదిగా, జీవన్ రెడ్డికి నమ్మినబంటుగా ముద్ర....
- గంగారెడ్డి హత్యతో జిల్లాలో వేడెక్కిన రాజకీయం



**ఉదయం ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 22:** జగిత్యాల జిల్లా జాబితాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డి హత్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గంగారెడ్డిని పాత కక్ష్యలతోనే హత్య చేశారా లేకా..? రాజకీయ కుట్రలో భాగమేనా అనే అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి నమ్మిన బంటుగా, కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా మారు గంగారెడ్డికి పేరుంది. ఇటీవలే జగిత్యాల నియోజకవర్గంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమ నాయకుడికి న్యాయం చేయాలని ఓ మంత్రి కాళ్లపై పడి వేడుకున్న గంగారెడ్డికి త్వరలోనే మార్కెట్ కమిటి చైర్మన్ గా అవకాశం రానుండగా, ఇంతలోనే గంగారెడ్డి హత్య జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గంగారెడ్డి రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఓనమాలు నేర్చుకొని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి నమ్మినబంటుగా ఉంటూ వస్తున్నారు. గంగారెడ్డి హత్య నేపథ్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై దాడులు చేసి హత్య రాజకీయాలకు పాల్పడటం జీర్ణించుకోలేకపోతున్నానని, గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా, తనను గత నాలుగు నెలలుగా తనను మానసికంగా అవమానాలకు గురిచేస్తున్నా భరించానని, తనను భౌతికంగా నిర్వీర్యం చేయాలని చూస్తే తట్టుకునే శక్తి తనకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫోన్లో మాట్లాడుతుండగా తనను క్షమించాలని, తాను ఇంకా కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా కొనసాగాలంటూ ఫోన్ కట్ చేశారు. తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే వారికి ఏవిధంగా ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు.

- **గంగా రెడ్డి హత్యపై పలు అనుమానాలు....**
- **హత్యకు కారణాలు పాత కక్ష్యలా... రాజకీయ కారణాలా..?**

జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డి హత్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గంగారెడ్డిని పాతకక్ష్యలు, భూతగదాల నేపథ్యంలో హత్య చేశారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. అయితే గంగారెడ్డి హత్యపై రాజకీయ కోణం దాగి ఉండవచ్చని జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో తెలుస్తుంది. గంగారెడ్డికి త్వరలోనే మార్కెట్ కమిటి చైర్మన్ గా అవకాశం రానున్న నేపథ్యంలో గంగారెడ్డి హత్యకు గురికావడం పలు అనుమానాలకు తావిస్తోంది. జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న జగిత్యాలలో బిఆర్ఎస్ పాలన కొనసాగుతున్నట్లు అన్పిస్తుందని, గత దశాబ్ద కాలం కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ దౌర్జన్యాలు కొనసాగాయని, మళ్లీ అదే బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ముసుగులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే తాము ఎక్కడ ఉన్నామో అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించడం పలు అనుమానాలకు దారితీసింది.




# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి నోటీసులు

బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది.

**గతంలోనూ నోటీసులు..**

కాగా గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అద్దెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల అద్దె బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి అద్దె బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు. అద్దె బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అద్దె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది.

## జగిత్యాలలో కాంగ్రెస్ నేత

# హత్య కలకలం....!





**నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే డిమాండ్.....**

మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డి హత్యపై జగిత్యాల ఎమ్మెల్యే డా.యం. సంజయ్ కుమార్ స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మారు గంగారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నానని, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కాంక్షించి కాంగ్రెస్లో చేరానని, హత్య రాజకీయాలను తాను ముమ్మాటికి ప్రోత్సహించనని, హత్య వెనుక ఉన్న నిందితులు ఎంతటి వారైనా వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని ఎమ్మెల్యే కోరారు..

**పోలీసుల అదుపులో గంగారెడ్డి హత్య నిందితుడు...?**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డిని హత్య చేసింది అదే గ్రామానికి చెందిన సంతోష్ గౌడ్ అనే యువకుడు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే పోలీసులు నిందితున్ని అదుపులోకి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. భూ వివాదాలు, పాత కక్షల నేపథ్యంలోనే గంగారెడ్డి హత్య జరిగినట్లు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి నోటీసులు

అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు. బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు ఇవాళ(మంగళవారం) షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది.

**గతంలోనూ నోటీసులు..**

కాగా గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అద్దెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల అద్దె బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి అద్దె బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు.

అద్దె బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అద్దె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్లు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.




- గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లు
- చెట్లపై నుంచి జారిపడకుండా అండగా..
- జిల్లాలో 600 మందికి అందజేసేలా ఏర్పాట్లు
- కిట్ వినియోగంపై గీత కార్మికులకు శిక్షణ
- ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేసి ఇస్తున్న కిట్లు
- గీత కార్మికుల్లో ఆనందం

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తోంది. ఇందులో భాగంగా గీత కార్మికులకు ఆరాధ్య దైవమైన కాటమరాజు పేరుతో కాటమయ్య రక్షక్ కవచం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో జిల్లా లోని గీత కార్మికులకు చేయూతగా నిలవనుంది. చెట్టుపై నుంచి పడి ఎంతో మరణించడమో, తీవ్రంగా పడడమో జరుగుతుంది. వారు ప్రమాదాలబారిన పడకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షక్ కవచం పేరుతో ప్రత్యేకంగా రక్షక్ కిట్లను అందిస్తోంది. రాష్ట్రంలో బీసీ కార్పోరేషన్ ద్వారా ఈ కిట్లను ప్రభుత్వం గీత కార్మికులకు అందచేస్తోంది.

**పరికరాలు ఇవే....**

కాటమయ్య రక్షక్ కవచం కిట్‌లో మోకు జారకుండా ఉండేందుకు ధృడమైన నడుముకు బెల్ట్, తాడు, మూడు క్లిప్పులు ఉంటాయి. ప్రమాదవశాత్తు జారి కింద పడుతుండగనే కిట్టు వినియోగిస్తే తాడు కిందపడకుండా అడ్డుగా ఉంటుంది. దీంతో ప్రాణానికి ముప్పు తప్పుతుంది. ప్రభుత్వమే ప్రత్యేకంగా తయారు చేయించి ఇస్తుండడం గమనార్హం.

**జిల్లాలో 600 మంది కార్మికులకు**

గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలు అనేకం ఉన్నాయి. జిల్లాలో 600మందికి ఈ కిట్లకు అర్హులు గా ప్రభుత్వం గుర్తించింది. జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కో నియోజకవర్గానికి 200 చొప్పున 600 కిట్లను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రంగంసిద్ధం చేసింది. జిల్లాలో ఇప్పటి వరకు ఐదుగురికి ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. వీరంతా ఆయా మండలాల్లో గీత కార్మికులకు శిక్షణ ఇస్తున్నారు.

**కిట్టు ధరించే చెట్టు ఎక్కాలి : బి.రవీందర్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి**

జిల్లాలో 600 మంది గీత కార్మికులకు వర్తించేలా కాటమయ్య రక్షక్ కిట్‌లను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు. జిల్లాలో ఐదుగురు మాస్టర్ ట్రేయినర్లకు శిక్షణ ఇచ్చాం. వీరు జిల్లాలోని గీత కార్మికులకు అందరికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. శిక్షణ తీసుకున్న ప్రతి గీత కార్మికుడు తప్పకుండా కిట్టు ధరించాలి. ప్రతి ఒక్క గీత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలి.

# మూసీ ఇండ్లను సర్కారే కూల్చింది!

- రూ.2.40లక్షలు ఖర్చు.. ఎవరు ఇవ్వాలని పంచాయితీ
- రెవెన్యూ వర్సెస్ ఎంఐఎం
- బుల్డోజర్లు వస్తే.. జనం తిరుగబడతారనే భయం
- 90 మంది లేబర్‌తో కూల్చివేయించిన సర్కార్
- మూసానగర్, శంకర్‌నగర్ కూల్చివేతల ఖర్చు చెల్లింపులపై సందిగ్ధం
- సొంతంగా ప్రజలే తమ ఇండ్లను కూల్చుకున్నారంటూ సీఎం ప్రగల్భాలు



అది అక్టోబర్ 1, మంగళవారం. మూసానగర్, శంకర్‌నగర్ కనుమరుగవుతున్న ఘటన. బుల్డోజర్లు, జేసీబీలు రాలేదు. రెడ్‌మార్క్‌తో వేలాడుతున్న ఇండ్లు మొత్తం 150. అప్పటి వరకు రెడ్ మార్క్ బోర్డులు తీసేయ్యాలని గొంతెత్తుతున్న స్థానికులు. కానీ ఆ రోజు రేవంత్ సర్కార్.. సుమారు 90 మంది కూలీలతో ఆపరేషన్ మూసీ చేపట్టింది. ఇండ్లపై కప్పులు తొలగించి గోడలను ధ్వంసం చేశారు. తమ ఇండ్లను కూల్చొద్దంటున్నా.. బలవంతంగా ఖాళీ చేయించి కూలుస్తున్నారంటూ బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

**సీన్ కట్ చేస్తే..!**

ఆ కూల్చివేతలు మూసీ బాధితులే స్వయంగా చేసుకున్నారు. వారి ఇండ్లను వాళ్లే కూల్చుకున్నారు. సర్కార్‌కు ఆ కూల్చివేతలతో సంబంధం లేదు." ఇది సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ లెక్కన శంకర్‌నగర్, మూసానగర్‌లో అధికారులు వారి ఇండ్లపై రెడ్ మార్క్ వేసినప్పటి నుంచి నిద్ర లేని రాత్రులు గడపటం అబద్ధమా? ఎన్నో ఏండ్ల నుంచి నిర్మించుకున్న ఇండ్లను వాళ్లే స్వయంగా కూల్చుకున్నారనడం సమంజసమా? ఎవరి ప్రయోజనాల కోసం ఎవరిని బలి చేస్తున్నారు? అంటూ సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

మూసీ కూల్చివేతల వెనక సర్కార్ ఓ మాస్టర్ ప్లాన్ అమలు చేసిందా? జేసీబీలు, బుల్డోజర్లు రంగ ప్రవేశం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం ఎగిసిపడే ప్రమాదం ఉందని ముందే ఊహించిందా? అందుకే ఆ బుల్డోజర్‌ను పక్కనపెట్టి లేబర్లను రంగంలోకి దించిందని రాజకీయ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆ కూల్చివేతలు సర్కార్ ఖాతాలో పడకుండా చేతికి మట్టి అంటకుండా పనిఅయ్యేలా వ్యూహం పన్నినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా సుమారు 90 మంది లేబర్లను రంగంలోకి దించి వారితో మూసానగర్, శంకర్‌నగర్ ఇండ్లను కబలించింది. ఇందుకోసం వారికి అయిన ఖర్చు రూ. 2 లక్షల 40వేలు. ఇప్పుడు ఈ డబ్బులే అసలు వ్యూహాన్ని బయటపెట్టాయి. ప్రజలే సొంతంగా ఇండ్లను కూల్చుకుంటే కూలీలను పెట్టి డబ్బులు ఇచ్చింది ఎవ్వరు? ఎవరి ఖాతా నుంచి ఆ డబ్బులు లేబర్లకు చేరాయి? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే ఆ లేబర్లకు డబ్బులు చెల్లించారని కొందరు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఆ డబ్బులను తాము ఎందుకు భరించాలంటూ రెవెన్యూ వాళ్లే ఇవ్వాలంటూ అధికారులకు సమాచారం ఇచ్చారు. కూల్చివేతల శిథిలాలను తరలించేందుకు నేడో, రేపో అధికారులు టెండర్ ఖరారు చేయనున్నారు. సదరు ఏజెన్సీ నుంచే కూల్చివేతలకు డబ్బులు కేటాయించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం కలెక్టర్ వద్ద ఫైల్ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.

**మిగిలిన కూల్చివేతలు సాధ్యమా?**

150 ఇండ్ల కూల్చివేతల్లోనే అధికారులు నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక రివర్ బెడ్‌లో ఉన్న మొత్తం 2,166 నిర్మాణాలను కూల్చివేయడం కుదురుతుందా అని అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నారు. మిగిలిన నిర్మాణాలు వాళ్లే కూల్చుకున్నారంటూ నెట్టేయడం కూడా సాధ్యం కాని దుస్థితి. ఇలాంటి సందర్భంలో మూసీ కూల్చివేతలు సాధ్యమవుతాయా? లేదా? అనే సందేహం సైతం అధికారులను వెంటాడుతుంది. కాగా, కూల్చివేతల ప్రక్రియ కోసం పర్యవేక్షించడానికి అధికారులు అన్ని శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసింది. వాళ్లంతా రివర్ బెడ్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నారు. మిగిలిన చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఎలా ముందుకెళ్లాలో తెలియక అధికారులు సతమతమవుతుండటం విశేషం.

**క్షణక్షణం..నరకం..!**

మూసీ నిర్వాసితులు తమ ఇండ్లను కూల్చొద్దంటూ ఓ వైపు ఉద్యమిస్తూనే.. మరోవైపు కోర్టును ఆశ్రయిస్తున్నారు. ఆలయాలపై సైతం రెడ్ మార్క్ వేశారంటూ పేట్లబుర్జు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై కోర్టు నుంచి స్టేటస్ కో సైతం పొందారు. అధికారులకు సైతం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని న్యాయస్థానం సూచించినట్టు తెలిపారు. మరోవైపు మూసీ బాధితులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్‌లలో సరైన వసతులు లేకపోవడంతో ఇప్పటికీ వాళ్లంతా ఇబ్బందులు పడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఉమ్మడి కుటుంబాలుగా జీవించిన వారికి ఒకే డబుల్ బెడ్ రూం కేటాయించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రివర్ బెడ్‌లో ఉన్న 2166 నిర్మాణాలను తొలగించడం అధికారులకు కత్తిమీద సాములా మారింది. అందుకే ఈ ప్రక్రియకు ప్రభుత్వం బ్రేకులు వేసింది. మరోవైపు కూల్చివేతలు తప్పవని చెబుతున్నప్పటికీ ప్రజలు ఏ విధంగా ఎదుర్కొంటారో తెలియని పరిస్థితి అధికారుల్లో ఉంది. అందుకే రోజుకు కొన్ని కుటుంబాలతో అధికారులు సమావేశమై బలవంతంగా ఒప్పిస్తున్నట్టు బాధితులు చెబుతున్నారు.




- 63.8 ఎకరాల్లో రూ.1,400కోట్లతో అంబుజా సిమెంట్ పరిశ్రమకు ప్రతిపాదన
- నేడు ప్రజాభిప్రాయ సేకరణ
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- వ్యతిరేకిస్తున్న పార్టీలు, ప్రజాసంఘాలు
- వెల్లువెత్తుతున్న నిరసనలు

రామన్నపేట సమీపంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై కాలుష్య నియంత్రణమండలి ప్రజాభిప్రాయ సేకరణకు సన్నద్ధమైంది. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుపై రామన్నపేట మండలవాసులతోపాటు నల్లగొండ జిల్లా చిట్యాల మండల ప్రజలు సైతం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ప్రజా సంఘాలు, పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అంతేగాక ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలను వారం రోజులుగా చైతన్యం చేస్తూ పార్టీల నేతలు పలు కార్యాక్రమాలు నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన తెలపాలని పిలుపునివ్వడంతో ఈ మేరకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. దీంతో ప్రజాభిప్రాయ సేకరణపై ఉత్కంఠ నెలకొంది.

గతంలో రామన్నపేట సమీపంలో డ్రైపోర్టు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రైతుల నుంచి 360ఎకరాల భూమిని సేకరించింది. ఆ భూమిలో 63.8 ఎకరాల్లో ఏడాదిలో 6.0మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అంబుజా కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఈ నేపథ్యంలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలం వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. స్థానిక ప్రజలు, రైతులు నుంచి అధికారులు అభిప్రాయాలను సేకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహజ వనరులు ఏమైనా దెబ్బతింటాయా? నీరు, అడవులు, పంటలకు కాలుష్య ముప్పు ఉంటుందా? అనే అంశాలపై ప్రజలు, శాస్త్రవేత్తలు, మేధావుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు. ఆ తరువాత అధికారులు, ప్రజల అభిప్రాయం మేరకు సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలా? లేదా అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ కార్యక్రమానికి కలెక్టర్, జడ్పీ సీఈవో పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అడవులు, వాతావరణశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ.. మండలి అధికారులు హాజరుకానున్నారు.

**పరిశ్రమను వ్యతిరేకిస్తూ ఆందోళనలు**

రామన్నపేటలో ఏర్పాటుచేయనున్న అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీతో గాలి, నీటి వనరులు, వ్యవసాయ భూములకు హాని చేకూరుతుందని స్థానికులు వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. కలెక్టరేట్‌తో పాటు మండల కేంద్రంలో పలు పార్టీలు, ప్రజాసంఘాల ఆ?ధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. పరిశ్రమ ఏర్పాటుతో రామన్నపేట చుట్టూ ఉన్న 10 గ్రామాలకు వాతావరణ కాలుష్య ముప్పు ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిశ్రమ ఏర్పాటును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కట్టుదిట్ట భద్రత**

సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ పలు పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో బుధవారం రామన్నపేటలో చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం కట్టుదిట్ట ఏర్పాట్లు చేసింది. ప్రజలంతా తమ... అభిప్రాయాలను చెప్పేలా, సభలో ఎలాంటి ఆందోళనలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు పోలీసు అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ వేదికను మంగళవారం పరిశీలించారు. రామన్నపేటతోపాటు పలు గ్రామాల ప్రజలు ఇక్కడి రానున్నండటంతో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆందోళనలు చేపట్టకుండా, నిరసనలు శాంతియుతంగా తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే స్థానికులతోపాటు పలు పార్టీల నేతలు ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఆందోళనలు చేపట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పోలీసు బలగాలను పెద్దసంఖ్యలో మోహరించే అవకాశం ఉంది.

**ప్రజలకు హాని కలిగించే ఫ్యాక్టరీ వద్దు: సాల్వేరు అశోక్, మాజీ ఎంపీటీసీ, రామన్నపేట**

ప్రజలకు హాని కలిగించే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని తక్షణమే నిలిపివేయాలి. ప్రభుత్వం చొరవతీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వవద్దు. ప్రజాభిప్రాయ సేకరణలో ఫ్యాక్టరీ ఏర్పాటును ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలి. ప్రాణాలకు ముప్పు తెచ్చే ఫ్యాక్టరీని నిర్మించొద్దు.

**పర్యావరణాన్ని కలుషితం చేసే ఫ్యాక్టరీ : అశోక్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు.**

వ్యవసాయంపై జీవనం గడుపుతున్న రైతాంగాన్ని అంబుజా ప్రతినిధులు మోసం చేసి, పచ్చని పంట పొలాలను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. ఈ ప్రాంతంలో హాని కలిగించే సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం దారుణం. పర్యావరణాన్ని కలుషితం చేసే ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుని తీరుతాం.

# కొమరం భీమ్ కు నివాళులర్పించిన శ్రీధర్ బాబు.



**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22.**

ఆదివాసీ పోరాటయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి సందర్భంగా శాసనసభ మెంబర్స్ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన పోరాట పటిమని గుర్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, పి ఏ పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ, శాసనసభ్యులు వడుమ బొజ్జు, శాసనమండలి సభ్యులు బోగారపు దయానంద్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదీతరులు పాల్గొన్నారు.

# గీత కార్మికున్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22**

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి వెంకన్న అన్న గీత కార్మికుని మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్ మంగళవారం పరామర్శించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కమాన్పూర్ చెందిన గీత కార్మికుడు గర్రెపల్లి వెంకటేష్ గౌడ్ ప్రమాదవశాత్తు ఈత చెట్టు నుండి పడి తీవ్రంగా గాయాలు అయినా ఆసుపత్రిలో ఆపరేషన్ చేసినతర్వాత మాజీ ఎంపీపీ ఆల్ ఇండియా గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల రామచంద్ర గౌడ్ జిల్లా అధ్యక్షులు భూషణ వేణి రమేష్ గౌడ్ వెంకటేష్ గౌడ్ ను పరామర్శించి డాక్టర్లను కలిసి మాట్లాడి వైద్యం అందించాలని కోరారు ఈ సంఘటనపై వెంకటేష్ గౌడ్ కు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు

# ఎస్ యు నూతన వీసీని సన్మానించిన వూట్కూరి నరేందర్ రెడ్డి




**ఉదయం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22**

శాతవాహన యూనివర్సిటీ వైస్ వైస్ ఛాన్స్ లర్ ఉమేష్ కుమార్ ని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా సత్కరించారు.. వీసీని కలిసిన వారిలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి రవీందర్ రెడ్డి , ప్రభాకర్ తదితరులు ఉన్నారు

# కరీంనగర్ జిల్లా బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**ఉదయం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22**



మార్చి 2025 లో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కరీంనగర్ జిల్లా బిజెపి పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన చేశారు. హుజురాబాద్ మండలం చిన్న పాపయ్య పల్లి గ్రామానికి చెందిన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పది సంవత్సరాలు ఏబీవీపీ ఫుల్ టైమర్ గా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా తదనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల అసెంబ్లీ ప్రభారీగా, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ప్రభారీగా పని చేశారు. ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇన్చార్జిగా తనకు అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి, బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ల్లో పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కోసం పూర్తి సమయం కేటాయించి పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# షీ టీం పై విద్యార్థులకు అవగాహన.

**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22 :**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి పాఠశాలలో షే టీం పై అవగాహన కల్పించారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్,గారు మరియు ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో ఘనంగా ప్రారంభమైన యస్.జి.ఎఫ్ అండర్ 19 చెస్, వాలీబాల్, జూడో, ఉషు పోటీలు





**ఉదయం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22**

క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాబాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో యస్.జి.ఎఫ్ అండర్ 19 చెన్, జడో, వాలీబాల్ మరియు ఉష పోటీల ప్రారంభోత్సవానికి యస్.జి.ఎఫ్ కార్యదర్శి మధు జాన్సన్ గారితో ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విద్యలో రాణించవచ్చని చెప్పారు. క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకున్న వారు ఉద్యోగాలను సైతం సులభంగా సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడంలో సఫలీకృతమవుతారని చెప్పారు. అదేవిధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా నిపుణులైన అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నారు అని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని శుభాభినందనలు తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్న సిరిసిల్ల జగిత్యాల, పెద్దపల్లి మరియు కరీంనగర్ ప్రాంతాలలోని క్రీడాకారులు విచ్చేసి వారి యొక్క అసమాన ప్రతిభన చాటారు. ఈ కార్యక్రమంలో పీడీలు సరిత, సుష్మ, రాజశేఖర్, చందు, నారాయణ, విష్ణు, జూడో అఫిషియల్స్ ఎల్వి రమణ, సి. మహేందర్, ఎం.శ్రీధర్, సాయిచందర్, సాయిరామ్ యాదవ్, శ్యామ్, యోగ అఫిషియల్స్ వి. కిష్టయ్య, రామకృష్ణ, ఆనంద్కిషోర్, స్వరూప చారి, ప్రవీణ్, ఉషు అఫిషియల్స్, విద్యాసాగర్, విక్రమ్, శ్రీనివాస్, వాలిబాల్ అఫిషియల్స్ శ్రీనివాస్, సతీష్, అశోక్, అనురెడ్డి, చెస్ అఫిషియల్స్ అనూప్ కుమార్, సుజన్, కె. అరుణ్, ఆర్. రేవిక్, నితన్, పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తి చేయాలి.

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**ఉదయం ప్రతినిధి వేములవాడ , అక్టోబర్-22:**



జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తి చేయాలనిరాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణ ప్రాంతాలు, ఇతర గ్రామీణ ప్రాంతాలలో వచ్చిన మొత్తం 42,942 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల పై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ 4 దశలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి ధ్రువీకరించాలని అన్నారు.

జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే ధృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలని అన్నారు. మొదటి దశలో ధ్రువీకరణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద భూముల క్రమబద్ధీకరణకు జనరేట్ ఐన ఫీజు వివరాలుదరఖాస్తుదారులకు తెలియజేసి త్వరగా చెల్లించేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలం పరిధిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను అధికారులు నిర్దేశిత సమయంలోగా ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఇన్చార్జి డీపీఓ శేషాద్రి,ఇరిగేషన్ ఈ.ఈ అమరేందర్ రెడ్డి , సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలి బేగ్, సంపత్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ,ఎం.పి.ఓ.లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో ఓపెన్ హౌస్ కార్యక్రమం.





**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్థం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు , వజ్ర వాహనాలను మరియు కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి , కుమార స్వామి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ఉదయం ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) అక్టోబర్ 22:**



గోదావరిఖని అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జింక మల్లేష్, ఎస్ జిఎఫ్ స్పోర్ట్స్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ లు తెలిపారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీ లు నిర్వహించగా ప్రభుత్వ పాఠశాల తరపున వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పెద్దపెల్లి జిల్లాలోని సుల్తానాబాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించగా ఇందులో గోదావరిఖని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పల్లె విగ్నేశ్వరి, ఇరికి చైతన్యశ్రీ, సుమయమిర్జా, రాజ్ కుమార్, అజయ్ సాగర్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఈ ఐదు క్రీడాకారులు పాల్గొనున్నారు ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయస్థాయి ఉత్తర ప్రదేశ్ లోని బరేయిలో జరిగే వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్, సంపత్ రావు,అరుంధతి, సునీత, భవాని,అన్నపూర్ణ, రమ, శాస్త్రిలు కప్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన.

**ఉదయం విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22 :**



పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్,మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్,తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులతో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మళ్లీ ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 6 వరకు గడువు ఉందని,2021 నవంబర్ వరకు డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదుకి అర్హులన్నారు. నమోదు కోసం డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్,ఆధార్,ఓటర్ ఐ.డి.,ఈ మెయిల్ ఐ.డి,ఫోన్ నెంబర్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అవసరమన్నారు. తమ పేన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల సభ్యులకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆన్ లైన్ ద్వారా నమోదుకు సూచిస్తూ తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడుహరి అశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,భోజి రెడ్డి సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కన్న కొడుకుల నిరాదరణ..

**-ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధురాలు.**

**ఉదయం విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22 :**



కన్న తల్లిననే కనికరం లేకుండా కన్న కొడుకులు గంగారాం, నర్సయ్యలు తనకు తిండి పెట్టకుండా,అనారోగ్యంతో బాధ పడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మిరాజు (64)అనే వృద్ధురాలు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వృద్ధురాలి కొడుకులపై వయోవృద్ధుల రక్షణ,పోషణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4 (1)సెక్షన్ 24 ల కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విష్వనాథం,నక్క ఇంద్రయ్య తదితరులున్నారు.

# అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో ఘనంగా ప్రారంభమైన యస్.జి.ఎఫ్ అండర్ 19 చెస్, వాలీబాల్, జూడో, ఉషు పోటీలు





**ఉదయం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22**

క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాబాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యస్.జి.ఎఫ్ అండర్ 19 చెస్, జడో, వాలీబాల్ మరియు ఉష పోటీల ప్రారంభోత్సవానికి యస్.జి.ఎఫ్ కార్యదర్శి మధు జాన్సన్ గారితో ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొని మానసిక ఉ ల్లాసాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విద్యలో రాణించవచ్చని చెప్పారు. క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకున్న వారు ఉద్యోగాలను సైతం సులభంగా సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడంలో సఫలీకృతమవుతారని చెప్పారు.

అదేవిధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా నిపుణులైన అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ ఇప్పిస్తూ వివిద స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నారు అని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని శుభాభినందనలు తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్న సిరిసిల్ల జగిత్యాల, పెద్దపల్లి మరియు కరీంనగర్ ప్రాంతాలలోని క్రీడాకారులు విచ్చేసి వారి యొక్క అసమాన ప్రతిభన చాటారు.

ఈ కార్యక్రమంలో పీడీలు సరిత, సుష్మ, రాజశేఖర్, చందు, నారాయణ, విష్ణు, జూడో అఫిషియల్స్ ఎల్వి రమణ, సి. మహేందర్, ఎం.శ్రీధర్, సాయిచందర్, సాయిరామ్ యాదవ్, శ్యామ్, యోగ అఫిషియల్స్ వి. కిష్టయ్య, రామకృష్ణ, ఆనంద్కిషోర్, స్వరూప చారి, ప్రవీణ్, ఉష అఫిషియల్స్, విద్యాసాగర్, విక్రమ్, శ్రీనివాస్, వాలిబాల్ అఫిషియల్స్ శ్రీనివాస్, సతీష్, అశోక్, అనురెడ్డి, చెస్ అఫిషియల్స్ అనూప్ కుమార్, సుజన్, కె. అరుణ్, ఆర్. రేవిక్, నితన్, పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉ పాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఉదయం విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 22 :**

మల్లాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పిఏసీఎస్ చైర్మన్ వెంపేట నర్సరెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. క్వింటాల్ కు రూ. 2225 మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు వారు తెలిపారు. రైతుల వద్ద ఉన్న పూర్తి పంటను కొనుగోలు చేసే వరకు కేంద్రాల నిర్వహణ కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ యిట్టేడి నారాయణ రెడ్డి, నల్ల బాపురెడ్డి, నల్ల శ్రీనివాస్, పుంద్ర లక్ష్మరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ఉదయం విలేకరి, మెట్ పల్లి, అక్టోబర్ 22 :**

మెట్ పల్లి మండలంలోని విట్టంపేట, ఆరపేట గ్రామాల్లో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్య అధికారిణి డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తో నిర్వహిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకుని వ్యాధి నిర్మూలనకు సహాయపడాలని డా మనీషా కోరారు.పాడి రైతులు ఇలాంటి వ్యాధుల వల్ల చాలా నష్టపోతున్నారని గేదెలు,ఆవులు, ఎద్దులు 3 నెలల పైబడిన దూడలకు ఉచిత టీకాలు తప్పకుండ వేయించి వ్యాధి సోకకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమ, రమణయ్య, ఖాజా, చిరంజన్, మోహన్, దిలీప్, పాడిరైతులు పాల్గొన్నారు.


# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పాటుపడాలి.



**ఉదయం విలేకరి, రాయికల్, అక్టోబర్ 22 :**

ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పాటుపడాలని మాజీ ఎంపీపీ, సర్పంచ్ కాటి పెల్లి గంగారెడ్డి,సామల్ల లావణ్య వేణు అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమని ఉత్తమ బోధకులను విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కంటి విష్ణు, గ్రామ సేవా సమితి అధ్యక్షులు నల్లగంగారెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చందా రాధ,అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత.




**ఉదయం విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22 :**

కోరుట్ల పట్టణంలోని 24వ వార్డుకు చెందిన పుప్పాల లింబాద్రికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 11,500 గల చెక్కును మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్సీ ఎల్. రమణ కార్యాలయంలో ఎమ్మెల్సీ రమణ ఆదేశాల మేరకు ఉప్పుమడుగు మాజీ సర్పంచ్ కునమల్ల రాజాం లబ్ధిదారుడికి చెక్కు అందించారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ రమణకు లబ్ధిదారుడు రాజాం కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి మృతి బాధాకరం..

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**ఉదయం ప్రతినిధి కరీంనగర్**

మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి గంగుల నర్సమ్మ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం పేర్కొన్నారు. నర్సమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగుల కమలాకర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థించారు.

# ఘనంగా కొమురం భీం జయంతి వేడుక



**ఉదయం విలేకరి ఎండపల్లి అక్టోబర్ 22 :**

ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో మంగళవారం ఆదివాసి షెడ్యూల్ తెగ తోటి కుల సంఘం ఆధ్వర్యంలో కొమురం భీం 123 జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు చేసిన పోరాట స్ఫూర్తికి కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి నివాళులు అర్పించారు.

తోటి కుల సంఘం పటేల్ కుర్సంగి దామోదర్ కుల పెద్ద, తోటి యువ సంఘం అధ్యక్షుడు ఆత్రం శేఖర్, ఉపాధ్యక్షుడు రత్నకుమార్, కోశాధికారి ఆత్రం కార్తీక్, కుర్సంగి భావనరావు, సాగర్, ఆత్రం చక్రపాణి, రవికిరణ్, విజయ్, వంశి, తిరుపతి, రాజేష్, స్వరాజ్, అభిషేక్ రాజ్ కుమార్, రాజన్నల కుల సంఘం నేతలు మేర్గు జాని, జక్కుల సమరయ్య, తోటి కుల సంఘం మహిళలు తదితరులు పాల్గన్నారు.

# రైతులకు ఆయిలపామ్ సాగు పైన అవగాహన



**ఉదయం విలేఖరి వీణవంక అక్టోబర్ 22:**

వీణవంక మండలంలోనీ రైతులకు ఆయిలపామ్ సాగు పైన అవగాహన సదస్సు ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా హార్టికల్చర్ అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ..రైతులకు ఆయిలపామ్ పంట సాగు విధానం,రైతులకు కలిగే లాభాలు గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుతూ ప్రభుత్వం నుండి సబ్సిడీతో పాటు అధిక లాభాలు వస్తాయని ఆయన అన్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేవారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గేల ధరను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోహియా కంపెనీ సీఈవో సిద్ధాంత్,లోహియ కంపెనీ మేనేజర్ కి. భరత్ ,హార్టికల్చర్ అధికారి మంజువని, ఏవో గణేష్, ఏఈఓ లు సంగీత, గౌతమి రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ.



**ఉదయం విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22 :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రైట్ ప్రైవేట్ హాస్పిటల్ ను మంగళవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎన్. శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ టైం లో సమర్పించిన డాక్యుమెంటేషన్ మరియు అవైలబిలిటీ ఆఫ్ డాక్టర్స్, సిబ్బంది అందించిన వివరాల ప్రకారం అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. ఎవరైనా అనుమతించిన విధంగా పరిమితులకు లోబడి సేవలు అందించాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో రిజిస్ట్రేషన్ టైం లో ఇచ్చిన సిబ్బందిని మార్చి కొత్తవారు వచ్చినప్పటికీ తమకు తెలియపరచకుండా వారితో సేవలు అందిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ వెంట అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ జయంతి



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామాపుర్ గ్రామంలో మంగళవారం కొమురం భీం జయంతి సందర్భంగా బీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బోరిగాం మహేష్, తలారి ఆనంద్, కనుక నాగేష్,కస సంజీవ్,ఆదివాసీ నాయకులు బాలరాజు, గంగారాం, తిరుపతి, మహేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

**-సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్.**

**ఉదయం విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22:**

ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తు కార్మిక, రైతు, కూచి, మహిళ, విద్యార్థి, యవజన, ప్రజా సమస్యలపై ప్రజల తరుపున పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా 3వ, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యమాల నేపథ్యం, ఉద్యమ చైతన్యం, పోరాట తత్వం పునికి పుచ్చుకున్న కోరుట్ల పట్టణ కేంద్రంలో నవంబర్ 10 వ తేదీన మహసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభల జయప్రదానికై జిల్లాలోని ప్రజలు, ప్రముఖులు, కార్మికులు, రైతులు, వ్యాపార సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేయోభిలాషిలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలనీ కోరారు. సిపిఎం పార్టీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, కోరుట్లలో, జగిత్యాల పట్టణంలో గుడిసెలు వేసి వెలాది ముంది. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సంవత్సరంపాటు ఉద్యమాలు చేసింది. రానున్న రోజుల్లో జిల్లా ప్రజానీకం సహకారంతో మళ్ళీ భూ పోరాటాలు నిర్వహిస్తుంది సిపిఎం. రైతుల గిట్టుబాటు ధరల కోసం, కార్మిక సమస్యల పరిష్కారం కోసం, ఉపాధిహామి సమస్యల పరిష్కారం కోసం, కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, కార్మిక, రైతు, కూలీలు, చిన్న వ్యాపారస్తుల, ఉద్యోగ, మహిళా, సామాజిక ఉద్యమాలకు అండగా నిలబడుతుంది. వారి కోసం పోరాడుతున్నది సిపిఎం అని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక (ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలను గత ప్రభుత్వాల కంటే వేగంగా అమలు చేస్తుంది. కుల, మతాలమధ్య చిచ్చుపెడుతు



దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసరాలైన పప్పులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వే, విమాన రంగం, విశాఖ స్టీల్ ప్లాంట్, సింగరేణి అన్ని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నది. కార్మిక చట్టాలను కుదిస్తు 4 లేబర్ కోడ్లగా మారుస్తూ కార్మిక చట్టాలరద్దును తీవ్రంచేస్తుంది. నల్ల రైతు చట్టాలను రైతు ఉద్యమం వల్ల వెనక్కి నెట్టిన మరో రకంగా కార్పోరేట్లకు వ్యవసాయాన్ని అప్పచెప్పడం కోసం ప్రయత్నం చేస్తుంది.

రాష్ట్రంలో కాంగ్రెస్ నూతన ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి. రైతు భరోసా అమలు చేయాలి. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం, భీమ కల్పించాలి. కూచిబంధు, మహాలక్ష్మి పథకం ఎన్నికల సందర్భంగా సబండవర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము.రాబోయే కాలంలో జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారానికై విశాలమైన ప్రజా పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం కోరుట్ల పట్టణ కేంద్రంలో నవంబర్ 10 వ తేదీన జరుగుతున్న పార్టీ జిల్లా 3వ మహాసభలో రూపకల్పన చేసి భవిష్యత్తు పోరాటాలకు నాంది. పలకడానికి ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతి నాయక్, జిల్లా నాయకులు గర్వందుల రమేష్, వెంకట చారి, చంద్రయ్య, మల్యాల సురేష్, మహీపాల్, రఫిక్, విజయ్,బుగ్గయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డు కుటుంబానికి అండగా ఉంటాం

**ఉదయం విలేకరి, మెట్ పల్లి, అక్టోబర్ 22 :**

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో సుబ్బరాజు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సి ఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలతో కలిసి మంగళవారం ఆయన కుటుంబానికి డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో రూ 50వేల నగదు అందించి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ హెూంగార్డు శాఖ పరంగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పోలీసులు, సిబ్బంది తదితరులున్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY MOHAMMED IMRAN, PRINTED AT RIMSHA PRINTERS, ALUGUNOOR(V),TiMMAPOOR(M), KARIMNAGAR DISTRICT, TELANGANA "PUBLISHED FORM,HNO.5-2-107,OSMANPURA, JAGITYALA DISTRICT, JAGITYALA, TELANGANA -RNI NO.APTEL/2011/39782 PH.NO :- 9848999998